

అన్నదానం చేస్తున్న బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు శ్రీధర్‌చారి తదితరులు

గౌరీశంకర ఆలయం వద్ద అన్నదానం

ముషీరాబాద్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ముషీరాబాద్‌లో గౌరీశంకర ఆలయంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు, ఆలయ కమిటీ చైర్మన్ పి.శ్రీధర్‌చారి ఆధ్వర్యంలో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌చారి మాట్లాడుతూ... పేదప్రజలను ఆదుకునేందుకు ప్రతినెలా అమవాస్య రోజు అన్నదానం చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకుని, పేద ప్రజలకు అండగా నిలవాలని అన్నారు. ఈ సందర్భంగా 300 మందికి అన్నదానం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్‌ఎస్ యువనాయకుడు ముఠా జైసింహ, బీఆర్‌ఎస్ ముషీరాబాద్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీధర్‌రెడ్డి, ఆకుల అరుణ్‌కుమార్, పార్టీ సీనియర్ నాయకులు డి.శివముదిరాజ్, బల్లా ప్రశాంత్, జావిద్ ఖాన్, శ్రీకాంత్ యాదవ్, మేరి, శోభ, వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

చిక్కడపల్లి ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో..

చిక్కడపల్లి, జూలై 24 (ఆంధ్రజ్యోతి): అమావాస్య సందర్భంగా గురువారం చిక్కడపల్లి ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో తెలంగాణ కార్మిక కమిషనర్ కార్యాలయం గేట్ వద్ద పేదలకు అన్నదానం చేశారు. ప్రొద్దుటూరు నరసింహారావు, తమ్మన వేణుగోపాల్‌రావు సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని సంఘంఅధ్యక్ష, ప్రధానకార్యదర్శులు చేపూరి లక్ష్మణ్, పల్లెర్ల రమేష్, కోశాధికారి తొడుపునూరి రవీందర్ ప్రారంభించారు. పూర్వ అధ్యక్షులు సింగారపు రమేష్, ఆర్ బాలచందర్, శ్రీనాథ్, కేవీపీ ప్రసాదరావు, ఆంజనేయులు, శ్రీరామ్, నగేష్, గంప భిక్షపతి, సింగారపు శంకర్, సభ్యులు పాల్గొన్నారు.

రాంనగర్ వాసవీ సేవా సమితి ఆధ్వర్యంలో

రాంనగర్: రాంనగర్ వాసవీ సేవా సమితి ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా గురువారం రాంనగర్ చౌరస్తాలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన

చిక్కడపల్లి, జూలై 24 (ఆంధ్రజ్యోతి): సీజనల్ వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనివినయ్‌కుమార్ బస్తీ దవాఖాన వైద్యులకు సూచించారు. కార్పొరేటర్ గురువారం టీఆర్‌టీ ప్లేగ్రౌండ్ ఆవరణలోని బస్తీదవాఖానను సందర్శించారు. వైద్యులు డా.అవంతి, డా.ప్రవళిక, సిబ్బందితో వైద్యసేవలపై సమీక్షించారు. అనారోగ్యంతో వచ్చేవారికి అందజేసే మందుల కొరత లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు వినయ్‌కుమార్, నర్స్ కృప, ఆశావర్కర్ దుర్గ పాల్గొన్నారు.

తులసీదాస్, ప్రేమ్‌చంద్ జయంతి ఉత్సవాలు 31న

చిక్కడపల్లి, జూలై 24 (ఆంధ్రజ్యోతి): సుప్రసిద్ధ కవి తులసీదాస్, అంతర్జాతీయ కథారచయిత ప్రేమ్‌చంద్ జయంతి ఉత్సవాలను ఈనెల 31న త్యాగరాయ గానసభలో డివోషనల్ లిటరరీ, కల్చరల్ స్టడీస్, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థల డైరెక్టర్ ప్రొ.ప్రదీప్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా తులసీదాస్, ప్రేమ్‌చంద్‌పై ప్రొఫెసర్లు, మాజీ ప్రొఫెసర్లు పేపర్‌లు సమర్పిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉన్నతవిద్యాశాఖ వైస్‌చైర్మన్ ప్రొ.ఇ.పురుషోత్తం, ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ శివాంగికుమార్ అతిథులుగా పాల్గొంటారని పేర్కొన్నారు.

మున్నూరుకాపు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి

చిక్కడపల్లి, జూలై 24 (ఆంధ్రజ్యోతి): జీవోకే పరిమితమైన మున్నూరు కాపు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తూ పాలకవర్గాన్ని వెంటనే ప్రకటించాలని తెలంగాణ మున్నూరుకాపు యువజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఆరే దశరథం పటేల్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం సాయంత్రం ఆయన చిక్కడపల్లిలోని సంఘం కార్యాలయంలో మాట్లాడుతూ నామినేటెడ్ పదవుల్లో కూడా మున్నూరుకాపులకు, యువతకు అవకాశం కల్పించాలని కోరారు.

హోంగార్డులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

చిక్కడపల్లి, జూలై 24 (ఆంధ్రజ్యోతి): హోంగార్డులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని నేషనల్ హోంగార్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కమలశర్మ, పాకాల రాజశేఖర్, శ్యాంపాల్, శ్యామ్‌వీర్ కోరారు. ఢిల్లీలో ఎంపీ డీకే అరుణను సంస్థ ప్రతినిధులు గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు.

నాలా నిర్మాణం పూర్తిచేయాలి

ముషీరాబాద్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): భోలక్‌పూర్ డివిజన్‌లోని శేఖర్‌రెడ్డి వీధిలో నత్తనడకన కొనసాగుతున్న నాలా నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని బీఆర్‌ఎస్ నాయకులు జీహెచ్‌ఎంసీ అధికారులను డిమాండ్ చేశారు. గురువారం భోలక్‌పూర్ బీఆర్‌ఎస్ నాయకులు అశ్లాక్ హుస్సేన్, మున్వర్ చాంద్ తదితరులు పనులను పరిశీలించారు.

తాగునీటి పైప్‌లైన్ పనుల పరిశీలన

రాంనగర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): బాగ్‌అంబర్‌పేట డివిజన్ నందనవనం కాలనీలో ప్రధాన గేట్ వద్ద పగిలిపోయిన మంచినీటి పైప్‌లైన్ మరమ్మతులను గురువారం కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి, మాజీ కార్పొరేటర్ బి.వెంకటరెడ్డి పరిశీలించారు. వెంటనే జలమండలి అధికారుల దృష్టికి తీసుకెళ్లి సిబ్బందిని అక్కడికి రప్పించి పనులు చేయించారు. ఈ కార్యక్రమంలో జలమండలి ఏఈ మహమ్మద్, మాజీద్, ఇర్ఫ్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, స్థానికులు శ్రీనివాస్, పంజాల చంద్రశేఖర్‌గౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు మిరియాల శ్రీనివాస్, వెంకటరమణ, రాజు, గోవింద్ అర్జున్, సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

కరాటేలో మహిరాన్స్‌కు రెండు గోల్డ్‌మెడల్స్

రాంనగర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ స్టేట్ స్కూల్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో జరిగిన 12వ సౌత్ ఇండియా నేషనల్ చాంపియన్ షిప్ పోటీల్లో కరీంనగర్ నగరానికి చెందిన మహిరాన్స్ రెండు బంగారు పతకాలను సాధించాడు. సెయింట్ జార్జ్ స్కూల్స్‌లో యూకేజీ చదువుతున్న మాస్టర్ మహిరాన్స్ ఒకవైపు చదువుతోపాటు కరాటేలో అద్భుత ప్రతిభ సాధిస్తున్నారు. ఈ సందర్భంగా మహిరాన్స్‌ను అతని తల్లిదండ్రులు, కోచ్ ఇంద్ర సురభి, సురభి వేణుగోపాల్ గురువారం సత్కరించి అభినందించారు.

27న పీవైఎల్ రాష్ట్రస్థాయి జనరల్ కౌన్సిల్

రాంనగర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): పీవైఎల్ ఆధ్వర్యంలో వివిధ సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యక్రమాల రూపకల్పన కోసం ఈ నెల 27న రాష్ట్రస్థాయి జనరల్ కౌన్సిల్ నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను గురువారం విద్యానగర్‌లోని మార్క్స్‌భవన్‌లో పీవైఎల్ నేతలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.రవికుమార్, రామకృష్ణ, గ్రేటర్ అధ్యక్ష, కార్యదర్శులు బి.ఎస్.కృష్ణ, భీమేష్, నాయకులు ప్రకాష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయ సమ్మేళన్‌కు ఆహ్వానం

ఏఐసీసీ ఓబీసీ సెల్ ఆధ్వర్యంలో ఈనెల 25న నిర్వహించనున్న టాల్కటోరా ఇండోర్ స్టేడియం భగీదారి న్యాయ సమ్మేళన్‌లో పాల్గొనాలని గురువారం ఢిల్లీలో ఏఐసీసీ ప్రధానకార్యదర్శి సచిన్‌పైలట్‌ను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ ఎంపీల ఫోరం మాజీ కన్వీనర్ మాజీ ఎంపీ వి.హనుమంతరావు, ఏఐసీసీ ఓబీసీ సెల్ చైర్మన్ డాక్టర్ అనిల్ జైపాల్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.
- రాంనగర్, ఆంధ్రజ్యోతి



పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు

- జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ వెంకటి

ముషీరాబాద్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో నగరంలోని 20వేల మంది పారిశుధ్య కార్మికులు, ఎస్‌ఎఫ్‌ఏలకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నామని జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి తెలిపారు. గురువారం ముషీరాబాద్ జీహెచ్‌ఎంసీ వార్డు కార్యాలయంలో ముషీరాబాద్ ప్రభుత్వ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యూపీహెచ్‌సీ) ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముషీరాబాద్ కార్పొరేటర్ సుప్రియా నవీన్‌గౌడ్‌తో కలిసి డాక్టర్ వెంకటి వైద్య శిబిరాన్ని ప్రారంభించి, మాట్లాడారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకుని నగరంలోని జీహెచ్‌ఎంసీ సర్కిల్‌ల వారీగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ పారిశుధ్య కార్మికులకు వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ప్రతి వీధిలో స్థానిక ప్రజలకు సైతం మెరుగైనవైద్యం అందేలా వైద్యశిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని, ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఇంటింటికీ వెళ్లి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించి వారికి మెరుగైన వైద్యం అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ యూపీహెచ్‌సీలలో కేన్సర్ స్క్రీనింగ్‌తోపాటు వివిధరకాల వైద్యపరీక్షలు చేస్తున్నామన్నారు. అన్ని రకాలమందులు అందుబాటులో ఉన్నాయని, మందుల కొరత లేదని పేర్కొన్నారు. ఖాళీగా ఉన్న యూపీహెచ్‌సీలలో త్వరలో డాక్టర్‌లను నియమించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ముషీరాబాద్ నియోజకవర్గం జాయింట్ కన్వీనర్ ఎం.నవీన్‌గౌడ్, జీహెచ్‌ఎంసీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మజ, డీఎంసీ రామానుజుల రెడ్డి, ఏఎంవోహెచ్ డాక్టర్ ప్రవీణ, క్లస్టర్ డాక్టర్ పద్మజ, ముషీరాబాద్ యూపీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఎం.మనోజ్ రెడ్డి, టీబీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రతన్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య పరీక్షల శిబిరాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సుప్రియ, జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి

పరిహారం చెల్లింపులో జాప్యాన్ని నివారించాలి

- కార్మికమంత్రికి బీఎంఎస్ నేతల వినతి

చిక్కడపల్లి, జూలై 24 (ఆంధ్రజ్యోతి): పాశమైలారం సిగాచి ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదంలో సజీవదహనమైన కార్మికుల కుటుంబాలకు నష్టపరిహారం పంపిణీలో కాలయాపనను నివారించాలని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వివేక్‌వెంకటస్వామిని బీఎంఎస్ కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ ఆలిండియా ప్రభారి కేవీ రాధాకృష్ణన్ తదితరులు కలిసి గురువారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణన్ మాట్లాడుతూ భవిష్యత్‌లో మైగ్రెట్ కార్మికులకు నష్టపరిహారం చెల్లింపు విషయంలో ఒక స్థిరమైన చట్టపరమైన విధానాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. మంత్రి కూడా సానుకూలంగా స్పందించారన్నారు. అదే విధంగా బాసరలో ట్రిబుల్‌ఐటీలో జరుగుతున్న కనీసవేతనాల సమస్య, 25 మహిళాకార్మికలను శ్రమదోపిడీకి గురిచేస్తున్న విషయం కూడా మంత్రి దృష్టికి తెచ్చామని రాధాకృష్ణన్ తెలిపారు. కనీస వేతనాల షెడ్యూల్ అన్నింటినీ కూడా జీవో రూపంలో రిలీజ్ చేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీనిచ్చారని వివరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ నాయకులు డా.కె.రంగారావు, ఆర్‌సీఐ కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ నాయకులు చంద్రమోహన్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



మంత్రి వివేక్‌వెంకటస్వామితో మాట్లాడుతున్న రాధాకృష్ణన్ తదితరులు

బీసీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్యాయం

రాంనగర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంలో అన్యాయం చేస్తున్నాయని బహుజన ముక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు అంసోల్ లక్ష్మణ్ ఆరోపించారు. తమిళనాడులో 69 శాతం 9వ షెడ్యూల్‌లో చేర్చి అమలు చేస్తున్నా.. గురువారం ముక్తిపార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈడబ్ల్యూఎస్ వల్ల బీసీలకు అన్ని రంగాల్లో అన్యాయం తప్ప ఏమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పులేటి రాజేందర్, ఉషాకన్న పొడిశెట్టి సమ్మయ్య పాల్గొన్నారు.

70 విద్యుత్ వైర్ల బెండళ్లు చోరీ

అంబర్‌పేట్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): నిర్మాణంలో ఉన్న ఇంటి నుంచి 70 విద్యుత్ వైర్ల బెండళ్లు చోరీకి గురయ్యాయి. అంబర్‌పేట్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ హబీబుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం.. మలక్‌పేట్‌లో నివాసముండే ఇంతియాజ్.. ప్రేమ్‌నగర్‌లోని సొంత స్థలంలో ఇంటి నిర్మాణాన్ని చేపట్టాడు. మొదటి అంతస్తులో సామగ్రి భద్రపరిచేందుకు ఓ గదిని నిర్మించాడు. అందులో ఇంటి కోసం తెచ్చుకున్న దాదాపు 70 బెండళ్ల విద్యుత్ వైర్లను పెట్టాడు. బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు విద్యుత్ బెండళ్లను ఎత్తుకెళ్లారు. వాటి విలువ దాదాపు రూ.70-80 వేల వరకు ఉంటుందని డీఐ తెలిపారు. ఇంతియాజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు అంబర్‌పేట డీఐ తెలిపారు.

ఫలహారం బండి ఊరేగింపులో కవిత



ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత

రాంనగర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు రేషం మల్లేష్ ఆధ్వర్యంలో గురువారం మేదర్‌బస్తీ బస్తీ నుంచి జెమినికాలనీలోని అమ్మవారి ఆలయం వరకు ఫలహారం బండి ఊరేగింపు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనజాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు, బీఆర్‌ఎస్ యువజన నాయకుడు ముఠా జైసింహ హాజరై పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు కల్వ గోపి, నేత శ్రీనివాస్, సిరిగిరి శ్యామ్, రమేష్, మధు, అజయ్, జోగేందర్, రజనీకాంత్, మనోజ్, డేవిడ్, రింకుసింగ్, సత్యనారాయణ, వెంకటేష్, అమిత్ బన్సీ, అరుణ్, ఆయాజ్, సోను పాల్గొన్నారు.







కవాడిగూడ, ముషీరాబాద్‌లో వర్షంలో వెళ్తున్న ప్రజలు

ఆగని వర్షం.. తప్పని తిప్పలు

కవాడిగూడ, జూలై 24 (ఆంధ్రజ్యోతి): రెండు రోజులుగా నగరంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో ముషీరాబాద్ నియోజకవర్గం ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు చిరుజల్లులు, ఒక్కోసారి భారీవర్షం కురుస్తుండటంతో వాహనదారులు, పాదచారులు, రోజువారీ కూలీలు, ఆటో డ్రైవర్లు, ఉద్యోగాలకు వెళ్లేవారు. పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. రోడ్లన్నీ బురదమయం కావడంతో వారి కష్టాలు వర్ణనాతీతం. భారీ వర్షం కురిసిన సమయంలో కొన్ని లోతట్టు ప్రాంతాలు జలమయం అవుతున్నాయి. దీంతో ఇళ్ల నుంచి బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. కొంత మంది గొడుగులు, రెయిన్‌కోర్టులు వేసుకొని వెళుతుండగా అవి లేని వారు తడుచుకుంటూనే వెళుతున్నారు. కురుస్తున్న వర్షం వల్ల కొన్నిప్రాంతాల్లో విద్యుత్‌కు అంతరాయం కలుగుతోంది. గంటల కొద్ది విద్యుత్ కోతలు విధిస్తున్నారు.

రాకపోకలకు ఇబ్బందులు

ముషీరాబాద్: రెండు రోజులుగా కురుస్తున్న వర్షం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు చిరుజల్లులు, ముసురు పడడం వల్ల విద్యార్థులు, ఉద్యోగాలకు వెళ్లేవారు, చిరువ్యాపారులు ఇబ్బంది పడుతున్నారు. ముషీరాబాద్‌లోని బాపూజీనగర్, వినోభానగర్, పార్శీగుట్ట, రాజాడీలక్స్ చౌరస్తా తదితర ప్రాంతాల్లో వర్షపునీరు గురువారం రోడ్లపై పెద్ద ఎత్తున ప్రవహించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.





జీహెచ్‌ఎంసీ కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న ప్రొ.నాగరాజు, గోపాల్

అశోక్‌నగర్ సర్కిల్‌లో సినారె విగ్రహం పెట్టాలి

చిక్కడపల్లి, జూలై 24 (ఆంధ్రజ్యోతి): డా.సి.నారాయణరెడ్డి విగ్రహాన్ని ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్‌లోని అశోక్‌నగర్ సర్కిల్‌లో ఏర్పాటు చేయాలని సినారె వీరాభిమాని, ప్రొ.నాగరాజు, బీజేపీ రాష్ట్రకౌన్సిల్‌సభ్యుడు టి.గోపాల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం జీహెచ్‌ఎంసీ కమిషనర్ కర్నన్‌కు విజ్ఞప్తి చేసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అశోక్‌నగర్ సర్కిల్ సమీపంలోనే సినారె ఎన్నో సంవత్సరాలు నివసించారని తెలిపారు. తెలుగు సాహిత్యానికి, తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ఆయన చేసిన అపారమైన కృషిని గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన విగ్రహాన్ని ఏర్పాటుచేయడంవల్ల హైదరాబాద్ నగరానికే ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు. జీహెచ్‌ఎంసీ కమిషనర్ సానుకూలంగా స్పందించారని వారు వివరించారు.

28, 29 తేదీలో ఎల్ఐసీ ఉద్యోగులకు క్రీడాపోటీలు

కవాడిగూడ, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ఎల్ఐసీ ఆఫ్ ఇండియా సౌత్ సెంట్రల్ జోనల్ స్థాయిలో ఈనెల 28, 29 తేదీల్లో సికింద్రాబాద్‌లోని ఆర్ఆర్‌సీ గ్రౌండ్స్‌లో వాలీబాల్‌తోపాటు అథ్లెటిక్స్ విభాగాల్లో జోనల్‌స్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని ఎల్ఐసీ ఆఫ్ ఇండియా సికింద్రాబాద్ సీనియర్ మేనేజర్ జి.మధుసూదన్ తెలిపారు. గురువారం దోమలగూడలోని ఎల్ఐసీ సికింద్రాబాద్ డివిజన్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మధుసూదన్ మాట్లాడుతూ ప్రతి యేటా ఎల్ఐసీ ఆధ్వర్యంలో ఎల్ఐసీ ఉద్యోగులకు క్రీడాపోటీలు నిర్వహిస్తామన్నారు. ఈసారి దేశవ్యాప్తంగా ఎల్ఐసీ ఆధ్వర్యంలో వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించేందుకు సికింద్రాబాద్ డివిజన్ శ్రీకారం చుట్టిందన్నారు. ఈ పోటీల్లో సౌత్ సెంట్రల్ జోన్‌పరిధిలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన 85మంది క్రీడాకారులు పాల్గొంటారన్నారు.

నిత్యం ప్రజాసేవలో పోలీసులు : డీసీపీ

చిక్కడపల్లి, జూలై 24 (ఆంధ్రజ్యోతి): నిత్యం ప్రజాసేవకోసమే పోలీసులు పనిచేస్తున్నారని సెంట్రల్ జోన్ అదనపు డీసీపీ ఆనంద్‌కుమార్ అన్నారు. సంఘసేవాసంస్థ జనరంజని ఆధ్వర్యంలో ఈనెలాఖరులో నగరంలో నిర్వహిస్తున్న ప్రతిభాఅవార్డ్‌ల ప్రదానకార్యక్రమానికి ఆనంద్‌కుమార్‌ను ప్రత్యేకఅతిథిగా ఆహ్వానించి ఆయనకు అవార్డు ప్రదానం చేయడానికి గాను ఆ సంస్థ ప్రధాననిర్వాహకులు డా. గిడియన్‌బాబు గురువారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గిడియన్‌బాబు మాట్లాడుతూ అవార్డులు పొందడానికి అర్హులైన వివిధ రంగాల ప్రముఖులు 9652799777 నెంబర్‌లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకుడు మోజెస్ తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీగా పన్ను చెల్లించాలి



మాట్లాడుతున్న ఇన్‌కంట్యాక్స్ డిపార్టుమెంట్ అడిషనల్ కమిషనర్ వెంకట్రావు

ముషీరాబాద్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): దేశాభివృద్ధికి ప్రతి పౌరుడు బాధ్యతతో పన్ను చెల్లించాలని ఇన్‌కంట్యాక్స్ డిపార్టు మెంట్ అడిషనల్ కమిషనర్ అల్లూరి వెంకట్రావు అన్నారు. గురువారం ఆదాయపు పన్ను దినోత్సవాన్ని పురస్కరించుకుని ముషీరాబాద్ బాపూజీ నగర్‌లో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఆదాయపు పన్ను దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులకు ఆదాయ పన్నుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌కం ట్యాక్స్ డిప్యూటీ కమిషనర్ ఎస్.సత్యనారాయణ రావు, అధికారులు ఎం.నర్సింహాచారి, షేక్ హంసారి, కృష్ణవేణి టాలెంట్ హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇంట్లో ఏడు తులాల బంగారు ఆభరణాలు చోరీ

30 వేల నగదు, రెండు సెల్‌ఫోన్ల తస్కరణ

కవాడిగూడ, జూలై 24 (ఆంధ్రజ్యోతి): అర్ధరాత్రి ఇంట్లో కుటుంబ సభ్యులంతా నిద్రపోతున్న సమయంలో ఓ దొంగ చొరబడి ఏడు తులాల బంగారు ఆభరణాలు, 30 వేల నగదు, రెండు సెల్‌ఫోన్లను అపహరించుకుపోయాడు. ఈ సంఘటన గాంధీనగర్ పీఎస్ పరిధిలోని న్యూబోయిగూడలో జరిగింది. గాంధీనగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మహ్మద్‌షబ్బీర్ అహ్మద్ బైక్ మెకానిక్. బోయిగూడలో నివాసం ఉంటున్నాడు. ఎప్పటి మాదిరిగానే తన కుటుంబసభ్యులతో కలిసి హాల్‌లో నిద్రపోయాడు. గురువారం తెల్లవారుజామున నిద్ర నుంచి లేచి, తన ఫోన్‌ను వెతికాడు. కనిపించలేదు. అతను భార్య ఫోన్ కూడా ఇంట్లో కనిపించలేదు. ఇంట్లోకెళ్లి చూడగా పక్క గదిలో ఉన్న అల్మారా లాకర్లు తెరచి ఉన్నాయి. వాటిలో ఉన్న ఏడు తులాల బంగారు ఆభరణాలు, 30 వేల నగదు, రెండు సెల్‌ఫోన్లు ఒక ట్యాప్ చోరీకి గురైనట్లు గుర్తించాడు. ఈ మేరకు గాంధీనగర్ క్రైమ్ పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు క్లూస్ టీమ్‌ను రప్పించి, వివరాలు సేకరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు గాంధీనగర్ క్రైమ్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైలు ప్రయాణికుడి నగదు, బ్యాగు అపహరణ

బర్కత్‌పుర, జూలై 24 (ఆంధ్రజ్యోతి): రైలు ప్రయాణికుడి నగదు ఉన్న బ్యాగును దొంగలు తస్కరించారు. కాచిగూడ రైల్వేపీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.... బిహార్‌కు చెందిన సబ్రజ్ ఆలం(27) కాచిగూడకు రావడానికి బికనూరు కాచిగూడ ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కాడు. నాందేడు వద్ద తన బ్యాగును సీటుమీద పెట్టి వాష్‌రూంకు వెళ్లాడు. తిరిగొచ్చేసరికి బ్యాగ్ కనిపించలేదు. దానిలో 40వేల నగదు, ల్యాండ్‌కు సంబంధించిన కాగితాలు ఉన్నాయి. గురువారం కాచిగూడ రైల్వే పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదుచేసుకొని తదుపరి విచారణ నిమిత్తం నాందేడ్ రైల్వే పీఎస్‌కు బదిలీ చేసినట్లు సీఐ ఎల్లప్ప తెలిపారు.

కేటీఆర్ సారథ్యంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఖాయం

- ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ సారథ్యంలో రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింక్ ప్రసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా భోలక్‌పూర్ డివిజన్ తాళ్లబస్తీలోని షిర్డీ సాయిబాబా ఆలయంలో బీఆర్‌ఎస్ అధ్యక్షుడు వై. శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే గోపాల్ మాట్లాడుతూ... ప్రజాసమస్యలపై రాజీలేని పోరాటం చేస్తున్న కేటీఆర్‌కు ప్రజాదరణ రోజురోజుకూ పెరిగిపోతుందన్నారు. దీంతో ఓర్వలేక సీఎం రేవంత్‌రెడ్డి కేటీఆర్‌పై తప్పుడు కేసులు పెట్టిస్తూ, రాజకీయంగా దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. ప్రజలు బీఆర్‌ఎస్ వెంటే ఉన్నారని, స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ముషీరాబాద్ డివిజన్ గంగపుత్ర కాలనీలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వంద మంది విద్యార్థులకు స్మాల్ ఏ గిఫ్ట్ కార్యక్రమంలో భాగంగా పార్టీ సీనియర్ నాయకుడు డి.శివముదిరాజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గోపాల్ స్కూల్ బ్యాగులను పంపిణీచేశారు. బాబూజీ నగర్‌లో ముషీరాబాద్ డివిజన్ ట్రేడ్‌సెల్ అధ్యక్షుడు టెంట్‌హౌస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ, పార్టీసీనియర్ నేత బింగినవీన్, బీఆర్‌ఎస్ భోలక్‌పూర్, ముషీరాబాద్ డివిజన్ల అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, వై.శ్రీనివాస్‌రావు, డివిజన్ ఉపాధ్యక్షుడు శంకర్‌గౌడ్, బీసీసెల్ అధ్యక్షుడు ఉమాకాంత్, నాయకులు ప్రభాకర్, దీన్‌దయాల్‌రెడ్డి, జావిద్‌ఖాన్, అరుణ్‌కుమార్, వెంకటేశ్వర్‌రావు, సాయి, కళ్యాణ్, కృష్ణ, శ్రీనివాస్‌యాదవ్, శంకర్ పాల్గొన్నారు.



షిర్డీ సాయిబాబా ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, జైసింహ, శ్రీనివాస్‌రావు

